

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

గురువారం 07, ఆగస్టు 2025 పేజీలు - 8


ప్రైవేట్ ఆసుపత్రుల పై....

## కొరవడిన నిఘా...!

- వైద్య ఆరోగ్య శాఖలో ఏం జరుగుతుంది....?
- మామూళ్ల మత్తులో ప్రభుత్వ వైద్య అధికారులు
- చిల్డ్రన్ ప్రైవేట్ ఆస్పత్రుల ఇష్టారాజ్యం
- టెస్టుల పేరుతో దోపిడీ, పట్టించుకోని అధికారులు
- రెసిడెన్షియల్ ప్రాంతంలో ఆసుపత్రులకు నిరాకరణ
- అయినా మున్సిపాలిటీ అధికారుల పర్మిషన్లు





**నల్గొండ జిల్లా బ్యూరో**

జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ ఆసుపత్రుల పై చర్యలు చేపట్టాల్సిన ప్రభుత్వ వైద్యాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఎందుకు వ్యవహరిస్తున్నారని పలు అనుమానాలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అంటూ పేద ప్రజలను నిలువు దోపిడి చేస్తున్నారు. జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసినప్పటికీ ప్రజలకు పూర్తిగా అవగాహన లేక ప్రవేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకునేందుకు వెళ్లడంతో లక్షల రూపాయలను నిలువు దోపిడీ చేస్తున్నారు. ముఖ్యంగా వివిధ రకాల టెస్టుల పేరుతో వేలాది రూపాయలు దోచుకుంటున్నారు. ఇటీవల కాలంలో అడపాదడప జిల్లాలో ఆసుపత్రులపై దాడులు చేసి చేతులు దులుపుకున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ చర్యలు చేపడుతున్నప్పటికీ ప్రైవేటు ఆసుపత్రుల్లో దోపిడి మాత్రం ఆగడం లేదు. నల్గొండ జిల్లా కేంద్రంలో అధికార యంత్రాంగం ఉన్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రైవేట్ ఆస్పత్రులు క్లినికల యాజమానుల వ్యాపారం మూడు పూలు ఆరు కాయలు అన్న చందంగా మారింది. అనేక ఆసుపత్రుల్లో రోగులు మృత్యువాత పడుతున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో ఎందుకు చలనం రావడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. జిల్లా వైద్యాధిక శాఖ అధికారి ప్రవేట్ ఆసుపత్రులపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించకపోవడంతో ప్రైవేట్ ఆస్పత్రుల్లో దోపిడీ పెద్ద ఎత్తున జరుగుతుంది. వైద్య ఆరోగ్యశాఖలో కిందిస్థాయి ఉద్యోగుల మామూళ్ల పర్వం పెరిగిపోతుందని విమర్శలు వినిపిస్తున్నాయి. నల్గొండ పట్టణంలో టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధి సింగం రామ్మోహన్ తన ఫంక్షన్ హాల్‌లో పని చేస్తున్న పాలేరు కుమారునికి జ్వరం రావడంతో రామగిరిలోని ఓ చిల్డ్రన్ ఆసుపత్రికి తీసుకువెళ్లగా అక్కడ 400 రూపాయల ఫీజు తీసుకొని సదరు వైద్యుడు వెంటనే స్కానింగ్ చేసి, గ్లూకోజ్ పెట్టి ఐసియులో పెట్టాలని హడావుడి చేయడంతో

మిగతా 3లో

## దూదివెంకటాపురంలో కలెక్టర్ పల్లెనిద్ర

రాజపేట, మేజర్‌న్యూస్ : పల్లె ప్రగతితో మారుమూల గ్రామాల అభివృద్ధి జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధవారం పల్లె నిద్రలో భాగంగా గ్రామపంచాయతీలో పల్లెనిద్ర నిర్వహించారు. అంతకుముందు గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామస్తులతో గ్రామ అభివృద్ధిపై చర్చించారు. గ్రామస్తులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు, ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలలో సమస్యలు జిల్లాస్థాయి అధికారులు గ్రామస్థాయికి వెళ్లి పరిష్కరించేందుకే పల్లెనిద్ర కార్యక్రమం జిల్లాలో తొలుత దూది వెంకటాపురం గ్రామంలో ప్రారంభిస్తున్నామన్నారు. పల్లెనిద్ర కార్యక్రమానికి పండుగ వాతావరణం తీసుకొచ్చేల పెద్ద స్థాయిలో గ్రామస్తులు హాజరవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) భాస్కరరావు, జెడ్పి సీఈవో శోభారాణి, డిఆర్డిఓ నాగిరెడ్డి, డిఎంహెచ్ వో మనోహర్, జిల్లా వ్యవసాయ అధికారి నీలిమ, మత్స్య శాఖ ఏడి రాజారాం,ఫారెస్ట్ అధికారి పద్మజ,విద్యుత్ శాఖ డీఇ వెంకటేశ్వర్లు, డిపిఓ సునంద, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రాథమిక వైద్య కేంద్రాల ద్వారా అన్ని రకాల వైద్య సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ జిల్లా బ్యూరో**

ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా అన్ని రకాల వైద్య సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం ఆమె మాన్యం చెల్క పట్టణ వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి, ఏఎన్‌సి, మందుల స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. అలాగే టెస్టులు, ఇతర రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఆయా చికిత్సలకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల జబ్బులు, చికిత్స, రెఫరల్ వివరాలు అడిగారు. అనంతరం పక్కనే నిర్మిస్తున్న మాన్యం చెల్క యుపిహెచ్‌సి నూతన భవన నిర్మాణాన్ని పరిశీలించి భవన నిర్మాణం పనులు పూర్తయినందున ఇతర పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా క్షయ నియంత్రణాధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, పుర కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు, ఇతరులు ఉన్నారు.

## విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించేలా బోధన కొనసాగించాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు



బీబీనగర్,మేజర్,న్యూస్ః విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించేలా ఉపాధ్యాయులు బోధన కొనసాగించాలని యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధవారం మండలంలోని గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.పాఠశాలలో లైబ్రరీని,సైన్స్ ల్యాబ్‌ను పరిశీలించారు.ల్యాబ్‌లో ఉన్న పరికరాలను పరిశీలించి విద్యార్థులు ప్రతీ రోజు ప్రాక్టికల్ చేస్తుంటారా అని తెలుసుకున్నారు. 10వ తరగతి విద్యార్థులతో కలిసి బయాలజీ క్లాస్ విన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను పరీక్షలకు ప్రిపేర్ అయేలా బోధన చేయాలని, సబ్జెక్టులో వెనకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి అలాంటి వారి పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.10వ తరగతిలో ఈ సంవత్సరం కూడా 100శాతం ఉత్తీర్ణత వచ్చిన విద్యార్థులకు బహుమతి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 10వ తరగతిలో మంచి మార్కులు తెచ్చుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# చిరంజీవి హిమాన్షును ఆశీర్వదించిన ఎమ్మెల్యే



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలోని అజిలాపురం గ్రామ తాజా మాజీ సర్పంచ్ దండేటికార్ అనసూయ అంజయ్య మనువడు హిమాన్షు మొదటి పుట్టినరోజు వేడుకను మాల్ కేంద్రంలో ఉన్న ఎస్వీఆర్ గార్డెన్‌లో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నరేష్ సంధ్యా దంపతుల కుమారుడు హిమాన్షును ఆయన ఆశీర్వదించారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వస్తున్నాడంతో మండల వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ ముఖ్య నాయకులు భారీగా గార్డెన్‌కు చేరుకున్నారు. అనంతరం రాజగోపాల్ రెడ్డి హిమాన్షుతో జన్మదిన కేకును కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు, మాజీ జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి, మేతరి యాదయ్య, మాల్ మార్కెట్ మాజీ చైర్మన్ అనిల్ రెడ్డి, దండేటికార్ మల్కాజి దీపిక, మాజీ సర్పంచ్ మాడం శాంతమ్మ వెంకటయ్య, కాంగ్రెస్ మండల మహిళా యువ నాయకురాలు మెండు దీపికా రెడ్డి, మాల్ మార్కెట్ డైరెక్టర్ జమ్మల వెంకటేష్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, సత్తిరెడ్డి, బేత వెంకటేష్, మాతంగి నవీన్, బంగారం, ఆయా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అజిలాపురం గ్రామ ప్రజలు భారీగా హాజరయ్యారు.

# గురవయ్య మృతికి తీరని లోటు

## మాజీ ప్రభుత్వ విప్



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు, కూరెళ్ళ గురువయ్య మృతి పట్ల టిఆర్ఎస్ పార్టీకి తీరనిలోటు జరిగిందని మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని కూరెళ్ళ గురవయ్య అనారోగ్యంతో మృతిచెందగా ఆయన పార్థవదేహానికి మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, నాయకులు పడాల చంద్రం, ఆకుల దేవయ్య, భూక్య రవీందర్ నాయక్, నరసింహా రెడ్డి, తలారి శ్రీనివాస్, సింగం వెంకటేశం, పోగుల ఆంజనేయులు, లచ్చిరాం నాయక్, బోయిని సత్తయ్య, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలి

మోత్కూర్, మేజర్‌న్యూస్ : ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తూ దోపిడీ రహిత సమాజంకోసం నిరంతరం పోరాడుతున్న సిపిఎం మోత్కూర్ ప్రాంతీయ స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు కోరారు. బుధవారం శిక్షణా తరగతులకు సంబంధించిన కరపత్రం విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మోత్కూర్, ఆత్మకూర్, గుండాల, అడ్డగూడూర్ మండలాల రాజకీయ శిక్షణాతరగతులు ఆగస్టు 18, 19 తేదీలలో మోత్కూర్‌లో జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి,



మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, ఆత్మకూర్ మండల కార్యదర్శి వేముల బిక్షం, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పానుగుల రమేష్ పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ పీజీ కాలేజీలో తీజ్ ఉత్సవం

## రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర రాజధాని సికింద్రాబాద్ పీజీ కాలేజీలో బుధవారం తీజ్ పండుగను ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ ప్రపంచంలో భిన్న సంస్కృతుల్లో బంజర సంస్కృతి ఒకటి, ప్రకృతిని పూజించే గొప్ప సంస్కృతి బంజారా సంస్కృతి తీజ్ పండుగ ఉత్సవాల్లో తొమ్మిది రోజులు ఘనంగా నిర్వహిస్తారు. పెళ్లి కానీ అమ్మాయిలు నియమ నిష్టతలతో, పవిత్రతను పాటిస్తూ ప్రతిరోజు తీజ్ కి నీళ్లు పోసుకుంటూ పాటలు పాడుతూ తండాలో ప్రజలు సుఖ తోషాలతో అన్నదమ్ములు అందరూ కలిసి ఆరోగ్యంగా ఉండాలని భవిష్యత్తులో మంచి వరుడు రావాలని మేరమ్మ యాడిని పూజిస్తారు. తొమ్మిది రోజులు పాటు ఉపవాసం అంటూ తీజ్ పండుగ వేడుకలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో కుర్ర మోతిలాల్ నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రవి నాయక్, బంజారా సింగర్స్, ప్రముఖులు, విద్యార్థులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలు ఏర్పాటులను పరిశీలిస్తున్న ఏసీపీ శ్రీనివాస్ నాయుడు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భద్రతలో భాగంగా బుధవారం సీసీ కెమెరాలు ఏర్పాటులను పరిశీలిస్తున్న ఏసీపీ శ్రీనివాస్ నాయుడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా ఎప్పటికప్పుడు నిఘా నేత్రాలు పూర్తిగా పర్యవేక్షణలో ఉంటాయని తెలిపారు. అంతకుముందు ఆలయ ఈవో వెంకటరావుతో పలు విషయాలు మాట్లాడారు. ఆయనతో పాటు సిఐ భాస్కరరావు ఎస్పీ ఆఫ్ పోలీసులు ఉన్నారు.

# సంచార వైద్య సిబ్బందికి ఆరు నెలలుగా అందని జీతాలు

## వేతనాలు విడుదల చేయాలనీ వేడుకోలు

## ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఆదుకోవాలని డిమాండ్

చండూరు, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో మూగజీవాలకు వైద్యం అందించటం కోసం ప్రభుత్వం 2017 వ సంవత్సరంలో నియోజకవర్గానికి ఒక్కటి చొప్పున 1962 పేరుతో సంచార పశు వైద్యశాలను ప్రారంభించింది. ఒక్కో వాహనంలో ఒక డాక్టర్, పారవేట్, కెప్టెన్, హెల్పర్ నలుగురు సిబ్బందిని నియమించారు. వీరికి గత ఆరు నెలలుగా జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, సమయానికి జీతం రాక కుటుంబ పోషణ భారంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సకాలంలో జీతాలు చెల్లించి తమను ఆదుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. 1962 వాహనానికి గత ఎనిమిది (8)నెలలుగా సమయానికి మందులు సరిపడ రావడం లేదని ప్రభుతం వెంటనే చర్యలు తీసుకోని సంచార పశు వైద్య శాల బలోపేతానికి కృషి చేయాలనీ వారు కోరుతున్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలన కై కఠిన చర్యలు తీసుకోవాలి

## డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్

## జిల్లా కార్యదర్శి మల్లం మహేష్



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : విద్యార్థులు, యువత గంజాయికి, డ్రగ్స్‌కి బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల నిర్మూలనకై ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్ యువతకి పిలుపునిచ్చారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ కమిటి అధ్వర్యంలో తడకమళ్ళ గ్రామంలో ర్యాలీ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గంజాయి, డ్రగ్స్ను నిర్మూ లించాలని, ఆన్లైన్ బెట్టింగ్ యాప్‌లను నిషేదించాలని అనేక మంది విద్యార్థులు యువత గంజాయికి డ్రగ్స్క బానిసలుగా మారి బంగారం లాంటి భవి ష్యత్తును నాశనం చేసుకొని ఉన్నత చదువులకు ఉద్యోగాలకు దూరమై కుటుంబాలకు భారమవుతున్నారని అన్నారు. గంజాయి సేవించి మత్తులో తేలియాడి జ్ఞానాన్ని, విచక్షణను, శక్తిసామర్థ్యా లను కోల్పోయి నిర్వీర్యమై, నిస్తేజంగా మారుతున్నా రని, గంజాయి, డ్రగ్స్ లాంటి మాదక ద్రవ్యాల వినియోగం వలన యువశక్తి పెడదారి పడుతుందని, యువత నుమత్తులో ముంచి చిత్తు చేసే గంజాయి, డ్రగ్స్ అక్రమ. వినియోగానికి అడ్డుకట్ట వేయాలని అన్నారు. మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినా గంజాయి డ్రగ్స్ వినియోగం తగ్గడం లేదని ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం కఠిన చట్టాలను అమలు చేయాలన్నారు. నిరంతరం నిఘా పెట్టి అక్రమ రవాణాను అడ్డుకోవాల న్నారు. తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, ప్రభుత్వాలు, సమాజం అందరూ కలిసికట్టుగా పోరు సాగిస్తే మాదక ద్రవ్యాలు మహమ్మారిని తరిమివేయడం సాధ్యం అవుతుందని, డీవైఎఫ్ ఐ నిర్వహించే కార్యక్రమాల్లో విద్యార్థులు, యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఆన్లైన్ బెట్టింగ్ యాప్పు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా నిషేధించి యువత ప్రాణాలను కాపాడాలన్నారు. జిల్లాలో అనేక పరిశ్రమలు ఉన్న స్థానిక యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడంలేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటినీ అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వా లుఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకపోవడంతోనే యువత చెడు వ్యసానాలకు బానిసలు అవుతున్నారని అన్నారు. ప్రభుత్వాలు సరైన ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సైదమ్మ, వెంకటయ్య నాయకులు జిల్లా నగేష్, పంగ అశోక్, జిల్లోజు శ్రీను, కుమ్మరి సైదులు, గుండా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



హుజూర్‌నగర్‌రూర ల్,మేజర్‌న్యూస్ః సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాముల శివారెడ్డి ఇటీవల కాలుకు గాయమై ఇన్ఫక్షన్ అయి శస్త్రచికి త్స చేయించుకుని హాస్పటల్ నుండి డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చిన ఆయనను బుధవారం టిపిసిసి రాష్ట్ర జాయింట్ కార్యదర్శి ఎం.డి అజీజ్‌పాషాతో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి యోగ క్షేమాలను అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి గూడెపు శ్రీనివాస్, జక్కుల మల్లయ్య, సమ్మెట సుబ్బరాజు, అబ్దుల్ మజీద్, కోల మట్టయ్య, బొడ్డు గోవిందరావు, రామ్మూర్తి, చిన్నం శ్రీనివాస్, బంటు సైదులు, షేక్ ముస్తఫా, ఇట్టిమళ్ల బెంజిమెన్, భార్గవ్‌గౌడ్ ఉన్నారు.

# సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన



చింతలపాలెం,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని దొండపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంధ్ర లైలా వ్యవసాయ విద్యార్థులు గడ్డిపల్లి కెవికె వారి ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులైన డెంగ్యూ,మలేరియాపై విద్యార్థులకు అవగాహణ కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డెంగ్యూ,మలేరియా వ్యాధులు దోమల ద్వారా వ్యాపిస్తాయన్నారు.దోమలు కుట్టడం ద్వారా జ్వరం తీవ్రంగా వచ్చే అవకాశం ఉందన్నారు.డెంగ్యే, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించకుండా ఉండాలంటే ఇండల్లో కిటికిలు, తలుపులకు దోమ తెరలు అమర్చాలన్నారు. ఇంటి పరిసరాలల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సత్తిరెడ్డి, ఏఈవో దుర్గాభవాని,ఉపాధ్యాలు మస్తాన్,అశోక్‌రెడ్డి, అబ్దుల్ నజీర్, రషీద్, శ్రీనివాస్, జాన్‌బీ భేగం,వ్యవసాయ డిగ్రీ కళాశాల విద్యార్థులు పద్మావతి,సుస్మిత, నేహా, ప్రియాంక, శరణ్య, హారిక, పూజిత పాల్గొన్నారు.

# అనాధశ్రమంలో అన్నదాన కార్యక్రమం



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః పట్టణానికి చంఎదిన వేముల రవిశివలక్ష్మి దంపతుల కుమార్తె ధాత్రి 5వ వర్ధంతి సందర్భంగా జిప్సీ అనాధ శ్రమంలో అనాధ పిల్లలకు బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినంతరం టవల్స్‌ను అందచేశారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త ఆకుల రాము,ఫణినాయుడు, వీరకుమారి, స్వాతి, ఆశ్రమ నిర్వాహకులు ధన్‌పాల్,చిన్ని పాల్గొన్నారు.

# పిహెచ్‌సిలో మెరుగైన సదుపాయాలు కల్పించాలి



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః స్థానిక ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వసతలు కల్పించాలని బిఆర్‌ఎస్ నియోజకర్గ నాయకులు రాపోలు నవీన్‌కుమార్ బుధవారం పిహెచ్‌సి తనిఖీకి వచ్చిన డిఎంహెచ్‌వోకు వనతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా నవీన్‌కుమార్ మాట్లాడుతూ దవాఖానాలో లేని పరికరాలను వెంటనే ప్రభుత్వం అందుబాటులోకి తీసుకవచ్చి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు. గతంలో పిహెచ్‌సిలో 80 శాతం సాధారణ ప్రసవాలు జరిగితే నేడు ప్రసవాల సంఖ్య తగ్గిందన్నారు. మందులు ప్రైవేట్‌లో తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు షేక్ హుస్సేన్, సారెడ్డి సుబ్బారెడ్డి, షేక్ నాగుల్‌మీరా పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః జైగౌడ్ జాతీయ కమిటీ అధ్యక్షులు డాక్టర్ వట్టికూటి రామారావుగౌడ్ ఆధ్వర్యంలోఈ నెల10వ తేదీన హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించే సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాల పోస్టర్‌ను బుధవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో జైగౌడ్ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు నారగోని శంకర్‌గౌడ్ పలువురు గౌడ సంఘ నాయకులతో కలసి మండల తహసీల్దార్ సురగి సైదులుగౌడ్‌చే ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా శంకర్‌గౌడ్ మాట్లాడుతూ 12 వేల మంది సైన్యాన్ని తయారు చేసుకుని మొగలు సామ్రాజ్యాన్ని హస్తగతం చేసుకుని గోల్కొండ ఖిల్లాను 7 నెలల పాటు ఏలి 21 కోటల్ని కట్టించిన ఘనత పాపన్నగౌడ్ మహారాజ్ అన్నారు.కార్యక్రమంలో జైగౌడ సంఘం సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పు రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు కేశగాని నాగేశ్వరరావు,యూత్ అధ్యక్షులు నారగోని రఘురామకృష్ణ, మండల యూత్ అధ్యక్షులు నాగరాజు, భరత్, నాగభూషన్, నరేష్,విజయ్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

# కొరవడిన నిఘా...!

(మొదటిపేజీ తరువాయి)

ఆ బాబుని జిల్లా కేంద్ర ఆసుపత్రికి తీసుకువెళ్లగా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా వైద్యం చేసి ఇంటికి పంపించారని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ, మల్టీ స్పెషాలిటీ అంటూ ఆసుపత్రులను ఏర్పాటు చేసి విపరీతంగా డబ్బులు దోచుకుంటున్నారని సింగం రామ్మోహన్ ఆరోపించారు. మూడంతస్తులకు మున్సిపాలిటీ పరిమిషన్ తీసుకొని 5 అంతస్తుల నిర్మాణం చేసి ఆస్పత్రి పెట్టేందుకు విద్యానగర్ కాలనీలో ఏర్పాటు అవుతున్నట్లు చెప్పారు. రెసిడెన్షియల్ హౌసెస్ ఉన్న ప్రాంతంలో ఆసుపత్రులను ఏర్పాటు చేయవద్దని నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని ఉల్లంఘించి పెద్ద ఎత్తున ఆసుపత్రులు ఏర్పాటు చేస్తున్నార పేర్కొన్నారు. మున్సిపాలిటీ అధికారులు కూడా ఆసుపత్రుల ఏర్పాటుకు పెద్ద ఎత్తున అనుమతులు ఇస్తూ దోపిడికి పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా ప్రైవేట్ ఆసుపత్రులను పెంచి పోషించకుండా పేద ప్రజలంతా జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజి అనుసంధానంలో నడుస్తున్న ఆసుపత్రికి వెళ్లి పేదలు వైద్యం చేయించుకోవాలని రూపాయ ఖర్చు లేకుండా మంచి వైద్యం అందిస్తున్నారని పేదలంతా ప్రభుత్వాసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లాలో మిర్యాలగూడ, దేవరకొండ, మునుగోడు, నకిరేకల్ పట్టణాలతో పాటు మండల కేంద్రాల్లో ప్రైవేట్ ఆస్పత్రులు రెన్యువల్ రిజిస్ట్రేషన్ ల కోసం అప్లై చేసుకున్న తరుణంలో నెలల తరబడి తిప్పడమే పరిపాటిగా మారుతుంది. ఇదిలా ఉంటే జిల్లాలో అసలు రిజిస్ట్రేషన్ లేని ఆసుపత్రుల వారి వద్ద నుండి వేల్లో మామూలు తీసుకుంటున్నారనే విమర్శలు ప్రైవేట్ ఆసుపత్రి వర్గాలే బహిరంగంగా చర్చించుకుంటున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో వివిధ రకాల టెస్టుల పేరుతో పేద ప్రజలను దోపిడీ చేస్తున్నారు. నల్గొండ పట్టణంలో వెలసిన చిన్న పిల్లల ఆసుపత్రులు మొదలుకొని మల్టీ స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ అంటూ బోర్డులు పెట్టి వివిధ రకాల స్కానింగ్, ఎక్సరే, టెస్టుల పేరుతో ప్రజలను దోచుకుంటున్నారు. జ్వరం వచ్చి ప్రవేట్ ఆసుపత్రికి వెళ్తే 1000 నుంచి 5000 రూపాయలు టెస్టుల పేరుతో మందులు అంటూ, గ్లూకోజ్ లంటూ బిల్లు చేస్తున్నారు. పేద ప్రజలు ఒకపక్క ప్రైవేట్ ఆస్పత్రులు అంటేనే భయపడుతూ తొందరగా రోగం నయమైతుందనే ఉద్దేశంతో వెళితే జలిగల్లాగా ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు పీడించి డబ్బులు దోచుకుంటున్నారు. ఇప్పటికైనా పేద ప్రజల కు ప్రభుత్వ ఆసుపత్రులలో మంచి వైద్యం అందుతుందనే ప్రచారం లేకపోవడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని ఆర్‌ఎంపీల మాయ మాటలు విని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అంటూ మోసపోతున్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు కావడంతో అన్ని రకాల చికిత్సలకు వైద్యులు సరిపడ ఉన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి గురించి ప్రజల్లో అవగాహన లేక ఆర్‌ఎంపీ డాక్టర్ల మాయమాటలతో జేబులు ఖాళీ చేసుకుంటున్నారు పేద ప్రజలు ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం ప్రైవేట్ ఆస్పత్రుల పై తనిఖీలు నిర్వహించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఉపాధి పనుల పై సామాజిక తనిఖీ ప్రజా వేదిక

రాజపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండలం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం చేపట్టిన పనులపై 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ డీఆర్డివో సురేష్ ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించారు. 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 వరకు గ్రామాల్లో జరిగిన 618 పనుల పై సామాజిక తనిఖీ బృందాలు గ్రామాల్లో సామాజిక తనిఖీ నిర్వహించి చేపట్టిన వివిధ పనుల పై నివేదికను చదివి వినిపించారు. మండలంలో మొత్తం3,84,74,751 కోట్లు ఖర్చు చేసినట్లు అధికారులు తెలిపారు.పనుల్లో తప్పిదాలపై కొంతమంది ఫీల్డ్ అసిస్టెంట్లకు షోకాజ్ చేశారు. ఈ కార్యక్రమంలోఆసిస్టెంట్ విజిలెన్స్ అధికారి ఉపేందర్ రెడ్డి, అసిస్టెంట్ విజలెన్స్ మేనేజర్ ఆదిత్యవర్ధన్, ఎంపీడీవో నాగవేని,ఈసి కరుణాకర్, సామాజిక తనిఖీమండల ఉపాధి హామీ సిబ్బంధి మరియు సామాజిక తనిఖీ బృందం సభ్యులు, ఉపాధి హామీ సిబ్బంధి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దకాపర్తిలో ఎస్బీఐ సేవా కేంద్రం ప్రారంభం

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో ఎస్బీఐ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పెద్దకాపర్తి, ఆరెగూడెం గ్రామస్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఈ సేవా కేంద్రాన్ని చిట్యాల బ్రాంచ్ మేనేజర్ సతీష్ బుధవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారులకు మెరుగైన సేవలను చేరువ చేయటంలో ఎస్బీఐ ముందుంటుందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు అన్ని రకాల ఆర్థిక లావాదేవీల సేవలను ఈ కేంద్రం ద్వారా పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పే పాయింట్ జిల్లా మేనేజర్ నరేష్ ,సేవా కేంద్రం నిర్వహకులు తిరుమలేష్, గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సీఎంఅర్ఎఫ్ చెక్కును అందజేసిన శాసనమండలి చైర్మన్

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన పంతంగి రామ చంద్రయ్య అనారోగ్య కారణాల వలన హాస్పిటల్ లో చికిత్స పొందగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన సీఎంఆర్ఎఫ్ 17,500 రూపాయల చెక్కును అందజేసిన తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి .ఈ కార్యక్రమమం లో వారి వెంట మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకు సైదులు, మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి ,సోషల్ మీడియా ఇంచార్జ్ పట్ల జనార్ధన్, జనపాల శ్రీను, మర్రి రమేష్, కురుపతి లింగయ్య పాకాల దినేష్, ఉయ్యాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య

07-08-2025 గురువారం

# ఆచార్య జయశంకర్ జయంతి



హాలియా, మేజర్‌న్యూస్ : ఆచార్య జయశంకర్ 91వ జయంతి కార్యక్రమాన్ని అనుముల మండలంలోని నాయుడుపాలెం గ్రామంలో బుధవారం సాయంత్రం పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మందా సైదులు రావు గౌతమ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాంతం అలుపెరుగని కృషి చేసిన గొప్ప పోరాట యోధుడు జయశంకర్ సార్ అని ఆయన జీవితం స్ఫూర్తిదాయకం అని పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మందా సైదులు రావు గౌతమ్ అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కట్టెబోయిన చిన్న గురవయ్య యాదవ్, రమావత్ చందర్, మేగావత్ హాథీరామ్, పోలేపల్లి నాగులు, మేగావత్ రాకేష్, ముఖేష్, సైదులు,దుండిగల్ల దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

**మోత్కూరు :** తెలంగాణ మలిదశ ఉద్యమానికి నిరంతరం శ్రమించిన తెలంగాణ



సిద్ధాంతకర్త, బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి (బి.ఆర్.ఎస్.ఎస్) బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక శ్రీకాంత్ చౌరస్తా వద్ద జయశంకర్ 91వ జయంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జయశంకర్ సార్ తన చిన్నతనం నుంచే ఉద్యమాల లక్షణాలను అలవర్చుకొని 1969లో జరిగిన తెలంగాణ తొలి ఉద్యమంలో కూడా క్రియాశీలక పాత్ర పోషించాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్ నేత, మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, స్థానిక నాయకులు అంబటి సోమయ్య, ఎర్రవెల్లి నాగేశ్వర్, దండబోయిన వెంకన్న, బందెల రవి, ఎర్రవెల్లి స్వామి, మహ్మద్ యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాభారతి ఆధ్వర్యంలో....** ప్రజాభారతి సాహితీ సంస్థ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు బోళ్ల హనుమంతు, పూర్వ అధ్యక్షుడు దేవినేని అరవిందరాయుడు, ఉపాధ్యక్షులు ఇ రాంప్రసాద్, కోశాధికారి వి యాదగిరి, మర్రి జయశ్రీ, ఉప్పలయ్య, యాకస్వామి,డి వెంకన్న, వెంకటేశ్వర్లు, మనోహర్, యాకయ్య, అశోక్, పద్మ, బాబు చారి, రఫీ తదితరులు పాల్గొన్నారు.

**బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో...** ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, మండల అధ్యక్షుడు ఎం వెంకటేశ్వరరావు, సిపిఐ కార్యదర్శి ఎ వెంకట్, చాపల అంజయ్య,పి మల్లేష్, యాదగిరి, లక్ష్మీనర్సయ్య, ఉప్పలయ్య, ఏఐవైఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు చిలక రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**రాజపేట :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన తొలి, మలి దశ ఉద్యమాల్లో



క్రియాశీల భూమిక పోషించి తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచిన మహనీయులు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి మరియు ప్రజా యుద్ధనౌక గద్దర్ ద్వితీయ వర్ధంతిలను పురస్కరించుకొని బుధవారం రాజపేట మండల కేంద్రంలో గాంధీ కూడలిలో అఖిలపక్ష ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆ మానీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అంకిత భావంతో పని చేసి తెలంగాణ సమాజాన్ని చైతన్య పరచడంలో క్రియాశీల పాత్ర పోషించిన మహనీయుల జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ కోసమే తమ జీవితాలను అర్పించిన మహనీయుల జయంతి, వర్ధంతిలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రొఫెసర్ జయశంకర్, గద్దర్‌ల జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ సమాజం మరిన్ని పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఆర్ ఎన్ ఫౌండర్ ఎర్ర గోకుల నాగార్జున, మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం జిల్లా నాయకులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, బీఆర్ఎస్ మండల నాయకులు జూకంటి బాలస్వామి,బొడ్డు భాస్కర్, మండల కాంగ్రెస్ నేత బూరుగు రమేష్ గౌడ్, బీజేపీ నాయకులు గణేష్ నాయక్, బీసీ యువజన సంఘం నేత బూరుగు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

**కోదాడ :** మలిదశ తెలంగాణ ఉద్యమ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్



జయంతిని బుధవారం కోదాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ వద్ద జరిగిన కార్యక్రమంలో పిసిసి మెంబర్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావులు జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనదేశ ఉద్యమంలో జయశంకర్ సార్ పాత్ర మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బ్రహ్మం, దావల్, డేగ శ్రీధర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. అదేవిధంగా కెఆర్‌ఆర్ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం, ఎమ్మార్పీఎస్ నాయకులు చింతాబాబు మాదిగ ఆధ్వర్యంలో జయశంకర్ జయంతిని నిర్వహించారు.

**మునగాల :** మునగాల మండలకేంద్రంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి



కార్యక్రమాన్ని స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుంటల రమేష్ దీన్ దయాల్, మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన తొలి మలిదశ ఉద్యమంలో క్రియాశీలక భూమిక పోషించి తెలంగాణ సమాజాన్ని చైతన్య పరిచిన మహనీయులు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్, అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంకంటి అప్పయ్య రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఎంబి దేవదానం, రిటైర్డ్ ఎంఈఓ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ సోమయ్య, జూనియర్ అసిస్టెంట్ కిరణ్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొని పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు.

**మిర్యాలగూడ టౌన్ :** మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డ్ నేతాజీ హై స్కూల్



లో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీపతి శ్రీనివాస్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్, బీసీ సంఘం నాయకులు సత్య ప్రకాష్ నాయుడు పాల్గొనడం జరిగింది, ఈ సందర్భంగా బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్ మాట్లాడుతూ జయశంకర్ ఆశయాలు సాధించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భీమ్లా నాయక్, నూరి, అలివేలు ,సునీత, కళ్యాణి, జబీన్, విశాల, సత్యం, సైదమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ టౌన్ :** తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య కొత్తపల్లి జయశంకర్



అడుగుజాడల్లో పయనిద్దామని తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలో రెడ్డి కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన సహచర బీఆర్ఎస్ నాయకులతో కలిసి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం తిప్పన విజయసింహా రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనే తన శ్వాసగా జయశంకర్ జీవించారని అన్నారు. ఉద్యమాన్ని శాసించిన మహనీయుడు ఆచార్య జయశంకర్ అని కొనియాడారు. ఉద్యమ శ్రేణుల్లో ఆయన నింపిన స్ఫూర్తి తెలంగాణ ఉద్యమాన్ని బలోపేతం చేసిందని అన్నారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తి కారణంగా తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమైందని చెప్పారు. 'పుట్టుక నీది...చావు నీది...బతుకంతా తెలంగాణది' అంటూ ఉద్యమకారులను చైతన్యపరిచారని అన్నారు. తొలి, మలి దశ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి దిక్సూచిగా నిలిచి మార్గదర్శనం చేశారని అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా పనిచేసిన సమయంలో విద్యార్థుల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపారని అన్నారు. తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడని కొనియాడారు. దశాబ్దాల పాటు స్వరాష్ట్ర ఆవిర్భావం కోసం కలలు కన్న ప్రొఫెసర్ జయశంకర్ 2011, జూన్21న మృతి చెందారని అన్నారు. ఆయన ఆశయాలు, ఆకాంక్షల అమలు కోసం బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ కంకణబద్ధుడై పని చేశారని కితాబిచ్చారు. తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం ఆచార్య జయశంకర్ ఏ మేరకు పరితపించారో... కేసీఆర్ అదేవిధంగా కృషి చేశారని అన్నారు. నీళ్లు...నిధులు...నియామకాల్లో ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలకు జరిగిన అన్యాయాన్ని కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ సర్కార్ ఒక్కొక్కటిగా సరిచేస్తూ వచ్చిందని అన్నారు. స్వరాష్ట్రంలో దశాబ్దాల నీటి గోస తీరిందన్నారు. కాళేశ్వరం లాంటి ఆనకట్టల నిర్మాణాల ద్వారా రాష్ట్రంలోని బీడు భూములన్ని సస్యశ్యామలం అయ్యాయని అన్నారు. పరిపాలన వికేంద్రీకరణ జరిగిందన్నారు. పరిపాలనా సౌలభ్యం కోసం జిల్లాల పునర్విభజన, ఆరోగ్య, విద్యా రంగాలకు పెద్దపీట, దశాబ్దాల నాటి భూవివాదాలకు చెక్ పెట్టాలనే లక్ష్యంతో రెవెన్యూ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులను చేపట్టిన కేసీఆర్ తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. 'తెలంగాణ వచ్చేంత వరకు ఎత్తిన జెండా దించితే నన్ను రాళ్లతో కొట్టి చంపండి' అని విద్యార్థుల్లో, ఉద్యమకారుల్లో స్ఫూర్తి నింపిన మహనీయుడు కేసీఆర్ అని తిప్పన విజయసింహా రెడ్డి తెలిపారు. జయశంకర్ సార్ జీవితం నేటి యువతకు ఆదర్శవంతమని, స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో నల్లగొండ జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు యెడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్నభీమోజు నాగార్జున చారి, పెద్ది శ్రీనివాస్ గౌడ్, ఎండి ఇలియాస్ ఖాన్, ఎండి షోయబ్ ,పూనాటి లక్ష్మీనారాయణ, వెంకటేష్, గుడిసె దుర్గా ప్రసాద్, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, జానకి రెడ్డి, సందేశ్ అంజన్ రాజు, తిరందాసు విష్ణు, మాలావత్ రవీందర్ నాయక్, ముని నాయక్, మన్నెం శ్రీనివాస్ రెడ్డి ,కొర్రపిడత లింగరాజు, పగిడిమర్రి నాగేంద్ర చారి, గౌతమ్, జిడిఆర్ జానీ, గౌటే కనకయ్య, పెరుమాళ్ళ శ్రీనివాస్, కొంచెం రాజ్ కుమార్, చిన్న నాయక్, షేక్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

**చండూరు :** మండల కేంద్రంలో, సిద్ధాంతకర్త తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య శ్రీ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా బుధవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చండూరు చౌరస్తాలో విగ్రహానికి పూలమాలు వేసి జయంతి సందర్భంగా నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ ఆవశ్యకతను ఊరూరా చాటిచెప్పిన మహానుభావుడు తన జీవిత పర్యంతం తెలంగాణ సాధన కోసం పరితపించిన తెలంగాణ సిద్ధాంతకర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, పట్టణ అధ్యక్షులు కొత్తపాటి సతీష్, అధికార ప్రతినిధి సతీష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న, మాజీ మండల్ పార్టీ అధ్యక్షులు పెద్దగోని వెంకన్న, ఉపాధ్యక్షులు కురుపాటి సుదర్శన్, పున్న సైదులు, చొప్పరి దశరథ,ఇరిగి రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ గౌరిగ సత్తయ్య, భూతరాజు గిరి, వీరమల్ల స్వామి, మాజీ సర్పంచ్ వెంకన్న, నవీన్ చారి, నకిరకంటి లింగస్వామి, మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



### ఊకోండిలో మంచి నీటి సమస్యను పరిష్కరించాలని

# ఎంపీడీవోకి వినతి పత్రం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని ఊకోండి గ్రామంలో మంచి నీటి సమస్యలను పరిష్కరించాలని బుదవారం ఇంచార్జ్ ఎంపీడీవో మేకల విజయ భాస్కర్‌కు గ్రామానికి చెందిన పోలగోని సైదులు గౌడ్ ఆధ్వర్యంలో పలువురు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఊకోండి గ్రామంలో గ్రామ పంచాయతీ వాటర్, మంచినీటి సరఫరా లేక గ్రామ ప్రజలు 5 నెలల నుండి తీవ్రమైన ఇబ్బందులకు గురి అవుతున్నారనీ తెలిపారు. వెంటనే స్పందించిన ఎంపీడీవో మునుగోడు మండల స్పెషల్ ఆఫీసర్ (డిపిఓ)తో మాట్లాడి గ్రామానికి వచ్చి సమస్య పరిష్కారం చెస్తామని హామీ ఇచ్చారు. వినతి పత్రంలో ఇచ్చిన వారిలో బోయపల్లి రవి, దొడ్డి రవి యాద్రమాద నవీన్, దొడ్డి నాగారాజు తదితరులు ఉన్నారు.

# పెండింగ్ డిఏలను, పిఆర్సిని ప్రకటించాలి

### – డిటిఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పబ్బతి వెంకటేశ్వర్లు

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఐదు డిఏలను అలాగే పిఆర్సిని వెంటనే ప్రకటించాలని సూర్యాపేట డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పబ్బతి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం పెన్‌పహాడ్ మండలంలోని వివిధ పాఠశాలలను డిటిఎఫ్ పెన్‌పహాడ్ మండల శాఖ సందర్శించి సభ్యత్వాలను సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలాకాలంగా అపరిష్కృతంగా ఉన్నటువంటి ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వాలు సాచివేత వైఖరి అవలంబిస్తున్నాయని సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. చాలా కాలంగా పెండింగ్లో ఉన్న అన్ని డిఏలను వెంటనే ప్రకటించాలని అలాగే పిఆర్సి కమిటీని వేసి నివాహ అధికారి తెప్పించుకోకుండా ఆలస్యం చేస్తున్నారని పెండింగ్లో ఉన్న  బకాయిలు చెల్లించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలని, నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలని, ఉపాధ్యాయుల పెన్షనర్ల, వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్‌యం పోస్టులను మంజూరు చేయాలని, పండిట్, పిఈటిల అప్ గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జిఓ 2,3,9,10 లను రద్దు చేసి జిఓ 11,12 ల ప్రకారం పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని, వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని, 317 జిఓ బాధిత ఉపాధ్యాయులకు స్థానికత ఆధారంగా సొంత జిల్లాలకు తీసుకురావాలని, గురుకుల టైం టేబుల్ సవరించాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, కేజిబివి, యూఆర్ఎస్, సమగ్ర శిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని, మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలలోని పండిట్, పిఇటి పోస్టులను అప్‌గ్రేడ్ చేసి వెంటనే పదోన్నతులు ఇవ్వాలని, ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించాలనే ఉత్తర్వులను ఉపసంహరించాలని, విద్యారంగంలో ఎన్‌జిఓ జోక్యాన్ని నివరించాలని, అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్స్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.  ఈ సమావేశంలో జిల్లా ప్ర.కార్యదర్శి కొచ్చర్ల వేణు పూర్వ జిల్లా అధ్యక్షులు ఎం.దశరథ రామారావు మండల ప్ర. కార్యదర్శి ఉమర్,నరేందర్, ఆనంద్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# మట్టారెడ్డి జ్ఞాపకార్థం విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని అనంతారం జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో మాజీ సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాసరెడ్డి వారి తండ్రి స్వతంత్ర సమరయోధులు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బైరెడ్డి మట్టారెడ్డి జ్ఞాపకార్థం విద్యార్థులకు 15 వేల రూపాయల విలువగల నోట్ బుక్స్ ఐడి కార్డ్స్ పాఠశాలలోని విద్యార్థులకు15000 రూపాయాలతో టై, బెల్ట్, ఐడి కార్డ్స్ మరియు షూస్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు కోట సతీష్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది అని వారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, పెన్‌పహాడ్ మండల విద్యాధికారి నకిరేకంటి రవి, అనంతారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి వీరు మాట్లాడుతూ ఆర్థిక సహకారం అందించిన మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా దీనికి కృషి చేసిన పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రేవతిపరంధాములు, పాఠశాల చైర్మన్ మామిడి లక్ష్మీ, పంచాయతీ కార్యదర్శి సోమయ్య, మాజీ వార్డు మెంబర్ నాగార్జున, పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ కుమార్, తహసీన్, అంగన్వాడీ టీచర్లు వసంత, మంగమ్మ గార్లు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ కీలకపాత్ర

### జిల్లా కలెక్టర్



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్తగా, రాష్ట్ర ఏర్పాటుకు నాయకత్వం వహించి ప్రజలను, నాయకులను ఏకతాటిపైకి తీసుకువచ్చి మన నీళ్లు, నిధులు, నియామకాలు మనకే కావాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ ఎంతో కీలకపాత్ర పోషించారని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాల సందర్భంగా బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబుతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొని ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడారు. భారతదేశానికి 1947లో స్వతంత్రం వచ్చినప్పటికి తెలంగాణ నిజాం పాలనలో ఉందని తదుపరి అన్యాయాలను ఎదిరించేందుకు పోరాటాల ద్వారా, సాహిత్యం ద్వారా ప్రజలకి వారి హక్కులు తెలిసేలా చేశారన్నారు. మన ప్రాంతానికి చెందిన వారికే ఉద్యోగాలు వస్తే ప్రాంతంతోపాటు, దేశం అభివృద్ధి చెందుతుందని భావించి ఉద్యోగాల కోసం ప్రజల తరపున ఎంతగానో పోరాడారని గుర్తు చేశారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఉద్యోగి బాధ్యతగా భావించి ప్రజలకు సేవ చేయాలని కోరారు. ఈ సాంకేతిక యుగంలో ఉద్యోగులు నైపుణ్యాలను అప్డేట్ చేసుకొని ప్రజలకు నిజాయితీగా సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి వివి అప్పారావు, డిటిడిఓ శంకర్, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సూపరింటిండెంట్‌లు సాయిగౌడ్, సంతోష్, కిరణ్, శ్రీలత రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# ఎస్‌టియు సభ్యత్వాల నమోదు ప్రారంభం



కోదాడ, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఎస్ టి యు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఓరుగంటి నాగేశ్వరరావు, బంధం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్, అంబేద్కర్ కాలనీ, మండల పరిధిలోని కాపుగల్లు, గుడిబండ, కూచిపూడి ప్రభుత్వ పాఠశాలలో ఎస్‌టియు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పిఆర్సి నివేదికను తెప్పించుకొని 52 శాతం ఫిట్మెంట్‌తో అమలు చేయాలని పెండింగ్లో ఉన్న డిఏలను విడుదల చేయాలన్నారు. పదోన్నతులలో ఎటువంటి పొరపాటు జరగకుండా పారదర్శకంగా చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉపాధ్యాయ బదిలీలు ప్రమోషన్లు చేపట్టడం పట్ల ఎస్ టి యు సంఘ పక్షాన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. ఇంకా మిగిలిన సమస్యలను కూడా త్వరగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కో కన్వీనర్ ఎం వెంకటరమణ, జిల్లా నాయకులు బి.రామచంద్ర రెడ్డి, సింగిరికొండ ఉపేందర్, కీత సుధాకర్, మోతిలాల్, బర్మావత్ హరి ప్రసాద్, మంద పుల్లయ్య, కోదాడ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.చంద్రశేఖర్, తేరాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మరుగుదొడ్లు మూత్రశాలలను వినియోగంలోకి తీసుకురావాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపాలిటీలోని ప్రధాన కూడళ్ళల్లో మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జాతీయ మానవ హక్కుల కమిటీ మండల అధ్యక్షుడు చేడే ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి అవసరాల కోసం మోత్కూర్‌కి వచ్చే ప్రజలకు ముఖ్యంగా మహిళలకు మరుగు దొడ్ల సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయంపై గతంలో మున్సిపల్ కమిషనర్, చైర్మన్ కు పలు సందర్భాల్లో లిఖితపూర్వకంగా తెలియచేసినప్పటికి వారి నుండి ఎలాంటి స్పందన లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రస్తుత మున్సిపల్ కమిషనర్ చొరవ తీసుకుని పబ్లిక్ టాయిలెట్స్‌ను వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. అంబేద్కర్ చౌరస్తా, స్టేట్ బ్యాంకు,శ్రీకాంత్ చారి చౌరస్తా, కొత్త బస్టాండ్ తదితర ప్రాంతాల్లో మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక, కొన్ని ప్రాంతాల్లో ఉన్న వినియోగంలో లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వాలు మారుతున్న అభివృద్ధి మాత్రం కనిపించడం లేదన్నారు. ఉన్నతాధికారులు స్పందించి త్వరితగతిన మరుగుదొడ్లు, మూత్రశాలలు నిర్మించాలని కోరారు.

# రిటైర్డ్ ఉద్యోగుల భవనానికి శంకుస్థాపన

మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సుమారు 25 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న భవనానికి బుధవారం శంకుస్థాపన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు సీతారామయ్య, కార్యదర్శి లక్ష్మీనరసింహరావు, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాంబాబు, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, మునగాల సంఘ సభ్యులు, వేమూరి సత్యనారాయణ, పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.



# తల్లిపాల వారోత్సవాలు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు శ్రేయస్కరమని పెన్‌పహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ధారావత్ రాజేష్ అన్నారు. బుధవారం మండలంలోని సింగారెడ్డి పాలెంలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా తల్లులకు అవగాహన కార్యక్రమంలో డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ తల్లిపాలు పుట్టిన బిడ్డకు మొదటిగా తల్లి యొక్క ముర్రుపాలు వలన వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుందని, పుట్టిన ప్రతి బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలన అందించాలని కోరారు. అంతకు ముందుగా జానారెడ్డి నగర్ అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో ఏఎన్ఎం జయశ్రీ, అంగన్వాడి టీచర్ దివ్య, ఆశా వర్కర్స్ నాగలక్ష్మి, ఇందిర, నాగమ్మ, పాల్గొన్నారు. అంగన్వాడి టీచర్ వజ్రమ్మ, ఆయా కమలమ్మ, గర్భవంతులు, బాలింతలు పాల్గొన్నారు.

***గరిడేపల్లి :*** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల అవగాహన కార్యక్రమాన్ని బుధవారం




మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రేవతి మాట్లాడుతూ ఆగస్టు 1వ తేదీన నుండి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు జరుగుతాయని దీనిలో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యతపై గర్భిణీలు,బాలింతలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడివో ఆర్.సరోజ, ఎంఈవో చిత్రనాయక్, డాక్టర్ నరేష్, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

***మునగాల :*** మునగాల మండలపరిధిలోని కలకోవ గ్రామంలో రెండవ అంగన్వాడి




కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా, పుట్టిన ప్రతి చిన్నారికి తల్లిపాలు అత్యంత ముఖ్యమని డబ్బా పాలకు బదులు తల్లిపాలను మాత్రమే ఇవ్వాలని ఏఎన్ఎం నాగమణి సూచించారు. బుధవారం జరిగిన తల్లిపాల వారోత్సవాల అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ తల్లిపాలలో ఉన్న పోషకాలు శిశువులను ఆరోగ్యంగా దృఢంగా పెంచుతాయని తెలిపారు. పుట్టిన గంట లోపల ప్రారంభించి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని అలాగే రెండు సంవత్సరాల వయసు వరకు క్రమం తప్పకుండా తల్లిపాలను అందించడం అత్యవసరమని వివరించారు. తల్లిపాల వల్ల చిన్నారులు ఆరోగ్య సమస్యల నుండి దూరంగా ఉంటారని శారీరకంగా మానసికంగా బలంగా ఎదుగుతారని పేర్కొన్నారు. అలాగే అంగన్వాడీ కేంద్రాలద్వారా గర్భిణీలు బాలింతలు చిన్నారులకు పాలు గుడ్లు పౌష్టికాహారం అందిస్తామని ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని మహిళలకుసూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, బుర్రి శైలజ, ఆయా, ఆశావర్కర్లు దొంతగాని నాగమణి,కందుకూరి మరియమ్మ, చిన్నారులు గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

***హుజూర్‌నగర్‌రూరల్ :*** మున్సిపాలిటి పరిధిలోని గోవిందాపురం అంగన్‌వాడి



కేంద్రంలో బుధవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యతపై గర్భిణీలు, బాలింతలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భండా డాక్టర్ చందు మాట్లాడుతూ పుట్టిన పిల్లలకు తల్లిపాలు తాగించడం వలన ఎంతో శ్రేష్ఠకరమన్నారు. తల్లిపాలు పుట్టిన పిల్లలకు తాగించడం వలన ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో ఇందిరాల రామకృష్ణ, ఏఎన్ఎం సావిత్రి, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడి టీచర్ సిహెచ్ శాంత పాల్గొన్నారు.

### ఫాతిమా ఎన్విరాన్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో

# నిరుపేద పిల్లలకు కొత్త దుస్తుల పంపిణీ

### సొసైటీ సభ్యులకు వంద చొక్కాలు విరాళంగా అందించిన జర్నలిస్ట్ ఆరిఫ్ పర్వీన్ దంపతులు



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన జర్నలిస్ట్ షేక్ ఆరిఫ్ పర్వీన్ దంపతులు నిరుపేద పిల్లలకు వంద కొత్త చొక్కాలను పంపిణీ చేయడం కోసం ఫాతిమా ఎన్విరాన్మెంట్ సొసైటీ సభ్యులకు విరాళంగా అందించడం జరిగింది జర్నలిస్ట్ ఆరిఫ్ మాతృమూర్తి మహబూబ్ సుల్తానా జ్ఞాపకార్థం నిరుపేద పిల్లలకు ఆ వస్త్రాలను పంపిణీ చేయాలని సొసైటీ సభ్యులను కోరగా సొసైటీ అధ్యక్షులు పర్వేజ్ ఆధ్వర్యంలో దుర్గా నగర్ మిర్యాలగూడ బస్టాండ్ లోపల ఉన్న కొంతమంది దివ్యాంగ పిల్లలకు వివిధ మురికి వాడలలోని పేద పిల్లలకు పంపిణీ చేయడం జరిగింది ఈ నూతన దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన సొసైటీ సభ్యులను జర్నలిస్ట్ ఆరిఫ్ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సొసైటీ చైర్మన్ పర్వజ్ మాట్లాడుతూ దాతలు ఎవరైనా సరే నిరుపేద ప్రజలకు దుస్తులు వస్తువులు మీ శుభ కార్యాలలో మిగిలిన భోజనాలు పంపిణీ చేయాలనుకునే ఆలోచన ఉన్నవారు మా ఫాతిమ ఎన్విరాన్మేట్ డెవలప్మెంట్ సొసైటీ వారికి సమాచారం అందించమన్నారు ఈ కార్యక్రమంలో దాతలు జర్నలిస్ట్ ఆరిఫ్ పర్వీన్ దంపతులు సొసైటీ చైర్మన్ మహమ్మద్ పర్వేజ్ వాజిద్ పాల్గొన్నారు.

# అనుమానాస్పద మృతి కేసు నమోదు

మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండలం పరిధిలోని బరాకత్‌గూడెం గ్రామానికి చెందిన గోవింద వెంకటేశ్వర్లు (35 సం)జ్వరంతో బాధపడుతుండగా అతడి భార్య శిరీష మంగళవారం మునగాలలోని గ్రామీణ వైద్యుడు చంద్రమౌళి దగ్గరకు తీసుకువచ్చినది. అక్కడ చికిత్స పొందుతుండగా మధ్యాన్నం సమయానికి వెంకటేశ్వర్లు పరిస్థితి విషమించటంతో అతడిని శిరీష తన మరిది వీరబాబు సాయంతో కోదాడలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్‌కు తీసుకువెల్లగా వెంకటేశ్వర్లు అప్పటికే చనిపోయినాడు అని నిర్ధారించినారు. దానితో మృతుడి శవమును గవర్నమెంట్ హాస్పిటల్ మార్చురీకి తరలించినారు. మృతుడు వెంకటేశ్వర్లు కు చికిత్స చేసిన మునగాల గ్రామీణ వైద్యుడు చంద్రమౌళి సరైన చికిత్స చేయనందున మృతుడు గోవింద వెంకటేశ్వర్లు చనిపోయినాడు, అతడి మరణంపై అనుమానం ఉన్నది అని మృతుడు తమ్ముడు గోవింద వీరబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి క్రింద కేసు నమోదు చేయటం జరిగింది. బుధవారం కోదాడ గవర్నమెంట్ హాస్పిటల్ నందు డాక్టర్ల బృందం తో పోస్ట్ మార్టం నిర్వహించి మృతదేహం భందువులకు అప్పగించటం జరిగినది. బరాకత్ గూడెం, మునగాల గ్రామాలలో ఎలాంటి అవాచనీయ సంఘటనలు జరుగకుండా మోతే, నడిగూడెం ఎస్సై లు, పోలీసు సిబ్బంది తో బందోబస్త్ నిర్వహించటం జరిగింది, ఇట్టి కేసు పరిశోధన లో ఉన్నది అని మునగాల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ బి. ప్రవీణ్ కుమార్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపినారు.

# మల్లగారి శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా భోజన ప్యాకెట్లు పంపిణీ



బీబీనగర్,మేజర్,న్యూస్ః ఆర్యవైశ్య మహా సభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా బుధవారం రోడ్డు పక్కన ఆకలితో ఉండే అనాథలకు,వృద్ధులకు భోజన ప్యాకెట్లు,వాటర్ బాకిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మల్లగారి శ్రీనివాస్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# నులిపురుగుల నివారణ దినోత్సవం విజయవంతం చేయాలి



వెంకటకొండవారం, మేజర్‌న్యూస్ ః ఈనెల 11న జరుగు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ విజయ్ కుమార్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని ప్రతి గ్రామానికి చేరే విధంగా నిర్వహించి, ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. నులిపురుగుల నియంత్రణ కోసం చేపట్టాల్సిన చర్యలు, ఇంటింటా శుభ్రత, నివారణ మార్గాలు, ఆరోగ్య పరీక్షలు వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. ప్రతి ఆరోగ్య సహాయకురాలు, ఆశా వర్కర్ పటిష్టంగా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో అధికారులు ఎంపిడిఓ ఆఫీస్ సూపరింటిండెంట్ యశోద, ఇంచార్జి ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జ్యోతి, పిఈఓ నరసింహ, హెల్త్ ఇన్‌స్పెక్టర్లు, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# జర్నలిస్టులందరూ భీమా సౌకర్యం కలిగి ఉండాలి

### రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్రంలో మీడియా రంగంలో కొనసాగుతున్న ప్రతి జర్నలిస్టు భీమా సౌకర్యం కలిగి ఉండాలని ప్రతి జర్నలిస్టు వారి వారి కుటుంబాలకు ఆర్థికపరమైన బరోసా కల్పించే విధంగా నడుచుకోవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అద్యక్షుడు కందుకూరి యాదగిరి తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో (టీఎస్‌జెఏ) అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు గుంటి శ్రీనివాస్, దుస్సా చంద్రశేఖర్ అధ్యక్షతన జరుగుతున్న కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులకు రెండు లక్షల ప్రమాద భీమా బాండ్లను అందించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఈ సౌకర్యాన్ని ప్రతి జర్నలిస్టు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర నాయకులు, ఉమ్మడి జిల్లాల నాయకులు, జిల్లా నాయకులు, మండలాలు, పట్టణాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కళాశాల పై ఫిర్యాదులు చేసి నన్ను వేధించే వారి

# బ్లాక్ మెయిలింగ్‌లకు లొంగను

## కాలేజీకి, అనుమతులు తెచ్చిన వారే నేడు తప్పుడు పత్రాలతో నడుపుతున్నారు అనడం ఆలోచించాలి

## - 15 ఏండ్లుగా వేధించడమే కాక చివరకు నాపై నా కుటుంబ పై భౌతిక దాడులకు పాల్పడ్డారు

## కిట్స్ కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ



కోదాడ, మేజర్‌న్యూస్ : కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలపై గత 15 ఏళ్లుగా ఫిర్యాదులు చేస్తూ తనను వేధిస్తున్న వారి బ్లాక్ మెయిలింగ్ లకు లొంగనని కళాశాల చైర్మన్ నీల సత్యనారాయణ అన్నారు. బుధవారం కళాశాలలో తన కుటుంబ సభ్యులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాడు కళాశాలకు అనుమతులు తెచ్చిన వారే తాను తప్పుడు పత్రాలతో కళాశాల నడుపుతున్నారని అనడం ఆలోచించాలని కోరారు. తాను ఎవరికి ఏమి డబ్బులు బాకీలేనని, వారి వల్లనే నేను అప్పులపాలయ్యానని, అయినను వారికి ఏదైనా నేను బాకీ ఉన్నట్టుగా వారి దగ్గర ఆధారాలు ఉంటే తీసుకొని వస్తే అందుకు సంబంధించి నాకు వ్యతిరేకులు కాకుండా ఉన్న పెద్ద మనుషుల సమక్షంలో చర్చించి పరిష్కరించుకునేందుకు సిద్ధమని అన్నారు. అందుకోసం రైస్ మిల్లుకు సంబంధించి ఆరోపణ చేసే వ్యక్తితో చర్చించేందుకు నేడు ఉదయం 10 గంటల నుండి ఒంటిగంట వరకు రైస్ మిల్లు వద్ద కుటుంబ సభ్యులతో కలిసి ఉంటానని, అదే విధంగా కళాశాల పై ఫిర్యాదులు చేస్తున్న వ్యక్తితో చర్చించేందుకు రేపు అదే రైస్ మిల్లు వద్ద కుటుంబ సభ్యులతో కలిసి ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉంటానని తెలిపారు. అందుకు సంబంధించిన వ్యక్తులు తప్పనిసరిగా వచ్చి తనపై వేధింపులు ఆపి శాశ్వత పరిష్కారానికి సహకరించాలని కోరారు. ఐదు సంవత్సరాలుగా తనపై కళాశాలపై 17 ఫిర్యాదులు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం కళాశాల అడ్మిషన్స్ సమయంలో కళాశాలపై ఫిర్యాదులు చేస్తూ ఇబ్బందులు పెడుతున్నారు అన్నారు. సంస్థ నడపలేని స్థితి వస్తే అవసరమైతే తాళాలు వేస్తాను కానీ బెదిరింపులకు లొంగనన్నారు. అందువలనే ఇటీవల నా కుటుంబంతో కలిసి హైదరాబాదు నుండి కారులో వస్తుండగా భౌతిక దాడులకు కొంతమంది వ్యక్తుల చేత పాల్పడ్డారని అన్నారు.

# ఘనంగా గద్దర్ వర్ధంతి వేడుకలు

## - చివరి శ్వాస వరకు ప్రజల పక్షాన నిలిచిన గాయకుడు

## - బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ



మునుగోడు, మేజర్‌న్యూస్ : చివరి శ్వాస వరకు ప్రజల పక్షాన నిలిచిన గాయకుడు ప్రజా యుద్ధనౌక గద్దర్ అని బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ అన్నారు. బుదవారం ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతి సందర్భంగా గోవాలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక, విప్లవ రథసారధి గాయకుడు అని ఆయన సేవలను కొనియాడారు. గద్దర్ తన ఆట పాటల తోటి సమాజాన్ని చైతన్య పరిచి తరతరాలకు ఉద్యమస్ఫూర్తి అందించినారన్నారు. పోరాట పొలికేక ప్రజా యుద్ధ నౌక గద్దర్ సేవలను ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ, గ్రేటర్ హైదరాబాద్ విద్యార్థి సంఘం కార్యదర్శి అనంతుల సాయి, గోస్కొండ కృష్ణయ్య, మహిళా సంఘం నాయకులు బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుని కలిసిన కనగాల



కోదాడ, మేజర్‌న్యూస్ : భారతదేశ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుని బుధవారం విజయవాడలో జరిగిన ప్రైవేట్ కార్యక్రమంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు బిజెపి సీనియర్ నాయకులు కనగాల వెంకటరామయ్య తెలిపారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు కోదాడ పార్టీ శ్రేణుల యొక్క క్షేమాలను అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా వెంకయ్యనాయుడు కలిసిన వారిలో నియోజకవర్గ ఇన్చార్జి కనగాల నారాయణ తదితరులు ఉన్నారు.

# నేతన్నలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలి

## - బింగి శ్రీనివాస్ నేత



రాజపేట, మేజర్‌న్యూస్ : తెలంగాణలోని నేతన్నలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని యాదాద్రి జిల్లా పద్మశాలి జిల్లా ఉపాధ్యక్షుడు, చల్లూరు తాజా మాజీ ఉపసర్పంచ్ బింగి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్న మాదిరిగానే తెలంగాణ రాష్ట్రంలోని చేనేత మగ్గాలకు, మర మగ్గాలకు ఉచిత విద్యుత్ ఇచ్చి నేతన్నలను ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని బీజేపీ చేనేత సెల్ ఆధ్వర్యంలో గురువారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో నిర్వహించే సభకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నందున నేతన్నలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం లక్ష్మిపతి, పెంట రామకృష్ణ, దశరథ, ఘనపురం భావానందం, రాములు, సిద్దులు, నాగభూషణం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి

## - వైద్యాధికారికారి రవీందర్



మునగాల, మేజర్‌న్యూస్ : గ్రామీణ వైద్యులు రోగులకు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని డాక్టర్ రవీందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండలంలోని గ్రామీణ వైద్యులకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామీణ వైద్యులు పరిమితికి మించి ఇష్టానుసారంగా రోగులకు కాన్లా పెట్టి యాంటీబయాటిక్ ఇంజక్షన్లు స్టైరేట్స్, ఇస్తున్నారని ఇది ప్రమాదకరమైన విషయమని అవగాహన లేకుండా ఇంజక్షన్లు చేయడం వలన రోగుల ప్రాణాలు పోయే అవకాశం ఉందని జైలు పాలు కావద్దని గ్రామీణ వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు శ్రీశైలం గౌడ్, వెంకటప్ప చారి, లింగ యాదవ్, బుర్రి శ్రీనివాస్, సంజీవ్, రవి బాబు, నాగరాజు, అనిల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కళాకారులకి గుర్తింపు కార్డు ఇవ్వాలి

## తెలంగాణ బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని శుభం గార్డెన్‌లో బుధవారం తెలంగాణ బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ఎండి.చాంద్‌పాషా రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి గుమ్మడిరాజు నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రెండు లక్షలకు మందిపైగా బ్యాండ్ కళావృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. శుభానికి ముందుండే కళాకారుల జీవితాల్లో చీకట్లు అలుముకున్నాయి. పేదరికంలో మగ్గిపోతున్నారు. అందరికి సంతోషాన్ని, ఉత్సాహాన్ని ఇచ్చి వీరు మనసులో మరింత భారంగా జీవనం కొనసాగిస్తున్నారు. సంవత్సరానికి 100 శుభదినాలకు మాత్రమే ఉండటంతో మిగతా రోజుల్లో అడ్డ మీద రోజు కూలీలుగా మారాల్సిన దుస్థితి ఏర్పడింది. శుభకార్యాలు ఎక్కువగా రాత్రిళ్ళు జరుగుతుండడంతో నిద్రలేమితో గుండె జబ్బులు, కిడ్నీ, లివర్, ఊపరిత్తులు, వెన్నుపూసలాంటి అనారోగ్యాలకు గురవుతున్నారు. వీరికి ఆర్థిక పరిస్థితుల వల్ల వైద్యం అందుబాటులో లేక మరణాలు శాతం కూడా పెరుగుతుంది. ఊరేగింపుల సందర్భంగా ఒక ఊరి నుండి మరొక ఊరికి ప్రయాణం చేస్తున్న సందర్భంలో రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. పెళ్లిళ్లు, ఊరేగింపులు, జాతరలు ఉత్సవాలలో కోట్లాది మంది ప్రజలను సంబర ఆశ్చర్యంలో ముంచే బ్యాండ్ కళాకారుల బాధలు అన్నారు. చిన్న వయసులోనే ముసలివారీగా మారుతూ శారీరకంగా దృఢత్వం కోల్పోయి వెన్నుముక లాంటి శారీరక సమస్యలతో బాధపడుతున్న వారికి గుర్తించి 50 ఏళ్లకే పింఛన్ వర్తింప చేయాలి. రైతు బీమా మాదిరిగా బ్యాండ్ బీమా వర్తింప చేయాలి. ప్రతి జిల్లాలో బ్యాండ్ కళాకారులకు శిక్షణా కేంద్రాలు ఏర్పాటు కృషిచేయాలి. బ్యాండ్ కళాకారులకు ప్రభుత్వ ప్రైవేటు హాస్పిటల్లో వైద్యం చేసుకునేందుకు హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరుతావున్నాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు దొడ్డపల్లి బిక్షపతి, రాజా సాహెబ్, రాచర్ల శేఖర్, గరుడ శ్రీనివాస్, పొన్నగంటి మొగలి, ఎస్కే ఖాజా, కుక్కమూడి శంకర్, జి. మధు. ధన్సిరం యాదగిరి, చెన్ రాజు శేఖర్, ఉమాపతి, మొగిలి మల్లేష్, సల్ల బాల నరసింహ, మేడిపల్లి అగభూషణం,తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో ముగిసిన పవిత్రోత్సవాలు

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు ముగిశాయి. 4వ తేదీన ప్రారంభమైన పవిత్రోత్సవాలు నేటితో ముగిశాయి. చివరి రోజు పవిత్రోత్సవాల్లో భాగంగా ద్వార తోరణ ధ్వజకుంభారాధన,చతుఃస్థానార్చన,మూల మంత్ర,పరిహారా శాంతి,ప్రాయశ్చిత్త హెూమాలు,శాలబలి,మహా పూర్ణాహుతి,పవిత్ర అవరోపణం,మహాకుంభ ప్రోక్షణం,పండిత సన్మానం,వేద ఆశీర్వచనం తో ఆలయ అర్చకులు ఉత్సవాలకు పరిసమాప్తి పలికారు. వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ కనుల పండుగగా పవిత్రోత్సవాలు నిర్వహించారు. ఆలయ ఈఓ వెంకట్రావు, ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి, ఆలయ అధికారులు, భక్తులు పవిత్రోత్సవాల్లో పాల్గొన్నారు. పవిత్రోత్సవాలు సందర్భంగా రద్దైన ఆర్జిత సేవలు నేటి నుండి పునరుద్ధరణ కానున్నాయి. బుధవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం. 13,72,271.



సూర్య



# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

## శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నల్గొండ జిల్లా బ్యూరో



తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా తెలంగాణ శాసన సభ ప్రాంగణంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి, తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ " తెలంగాణ రాష్ట్ర సాధనే శ్వాసగా జీవించిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్‌ని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే త్యాగం చేసారని వివరించారు. మన నీళ్లు మనకు, మన ఉద్యోగాలు మనకు అని గర్జించిన ధీశాలి ఆయన అని తెలిపారు. తెలంగాణ ఆవశ్యకతను యువతకు అర్థం అయ్యేలా రచనలు చేసి, రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరిగా నిలిచారని చెప్పారు. జయశంకర్ జీవితం నేటి యువతకు ఆదర్శమని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వారి సేవలను గుర్తించి, వారి పేరుని భూపాలపల్లి జిల్లాకు, వ్యవసాయ యూనివర్సిటీకీ పెట్టి గౌరవించుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ లేజిస్లేచర్ సెక్రెటరీ డా. నరసింహాచార్యులు, శాసనసభ, శాసన మండలి ఉద్యోగులు, చైర్మన్ పేషీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు, డ్రైవర్లకు పోలీసు జాగృతి కళాబృందం ఆధ్వర్యంలో

# అవగాహన సదస్సు







చింతపల్లి, మేజర్‌న్యూస్ : విద్యార్థులకు డ్రైవర్లకు పోలీసు జాగృతి కళాబృందం ఆధ్వర్యంలో ఆహ్వాన సదస్సు మాల్ మార్కెట్లో నిర్వహించినట్లు చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి తెలిపారు. నల్గొండ ఎస్పీ ఆదేశానుసారము పోలీసు జాగృతి కళాబృందం డిటిఆర్‌బి స్టాఫ్, మెడికల్ బృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రైవర్లకు ప్రమాదాలపై, రోడ్డు మీద జాగ్రత్త పై, మైనర్ డ్రైవింగు, మత్తు పదార్థాలు, సైబర్ క్రైమ్ గురించి సిపిఆర్ టెస్ట్ గురించి అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో 450 మంది విద్యార్థులు డ్రైవర్లు కాలేజీ సిబ్బంది, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఫుడ్ ఫెస్టివల్ స్టాళ్లను ప్రారంభించిన అదనపు కలెక్టర్





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్టలో ఫుడ్ ఫెస్టివల్ వంద రోజుల ప్రణాళికలో భాగంగా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బుధవారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు. మహిళా సంఘాల చేసిన మెప్మా సిబ్బంది పాటు, వీధి వ్యాపారులతో తినుబండరాల స్టాళ్లను ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వంటకాల రుచులను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో బిజెపి మెడలు వంచి బిసి 42% శాతం రిజర్వేషన్ సాధిస్తాం

## – తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న బీసీ రిజర్వేషన్ సాధన కోసం భారీ ధర్నాలో లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య బుధవారం రోజు పాల్గొన్నారు. ఆలేరు నియోజకవర్గం తరపున ఢిల్లీ లో ధర్నా కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు. 5వ తేదీ 6వతేది 7వతేదీల్లో ఢిల్లీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పర్యటించి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు పలు నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.బుధవారం రోజు ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న బీసీ రిజర్వేషన్ కోసం కాంగ్రెస్ పార్టీ పోరుబాట ధర్నా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ మతోన్మాద పార్టీ బీజేపీ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రావాల్సిన రిజర్వేషన్ సాధిస్తామన్నారు. కులగణన, జనగణన చేసి భారత దేశంలోనే తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్‌గా తీర్చిదిద్ది..మేముఎంతో మాకాంత అనే నినాదంతో బావి ప్రధాని రాహుల్ గాంధీ ఆలోచనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంప్లిమెంట్ చేశారన్నారు. భారత ప్రధాని రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు మండుటెండల్లో మంచి కొండల్లో భారత దేశ ప్రజల స్థితిగతులను తెలుసుకోవడం కోసం పాదయాత్ర చేశారన్నారు. 1990 తర్వాత భారతదేశంలో కులగణన చేసిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు. బీసీలకు



విద్య, ఉద్యోగం, రాజకీయ, స్థానిక సంస్థల ఎన్నికల్లో, 42 %శాతం రిజర్వేషన్ కల్పించాలని ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో పెద్ద ఎత్తున్న ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. మోడీ బీసీ అని చెప్పుకుంటారు కానీ బీసీల పై ఎలాంటి చిత్తశుద్ధిలేదన్నారు. బీసీలకు 42% శాతం రిజర్వేషన్ సాధించేవరకు తెలంగాణ రాష్ట్ర, మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎంపీలు,ఎమ్మెల్యే ఊరుకునే కసక్తే లేదని ఈ జంతర్ మంతర్ వద్ద బిజెపి పార్టీ మెడల్వంచి 42% రిజర్వేషన్ సాధిస్తామని తెలిపారు.

# షిరిడిసాయినగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణ పరిధిలోని షిరిడి నగర్ కాలనీ లో సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ద్వారా కృషి చేస్తానని మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. బుధవారం షిరిడి సాయినగర్‌కు వచ్చే వాగులో గుర్రపు డెక్కను ఆయన పరిశీలించి మాట్లాడారు. తమ్మర వాగులో ఉన్న గుర్రపు డెక్క ఈ వాగులో వేయడం మూలంగానే గతంలో కూడా షిరిడి సాయి నగర్ వరద ముంపుకు గురైందని గుర్రపు డెక్కను తొలగించాలనీ మున్సిపల్ కమిషనర్ రమాదేవితో చర్వాణిలో సమస్యను వివరించారు. గుర్రపు డెక్క కారణంగా కాలనీ వాసులకు దుర్వాసనతో అనారోగ్యం కలుగుతుందని వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన కమిషనర్ కాలనీవాసులకు ఇబ్బందులు కలక్కుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నలజాల శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు రావెళ్ళ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్బెండజోల్ మాత్రల పంపిణీపై అవగాహన



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : ఈ నెల 11న జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పుర స్కరించుకుని స్థానిక ఎంపిడివో కార్యాలయంలో అంగన్‌వాడి టీచర్లకు బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్‌నాయక్ మాట్లాడుతూ 19 సంవత్సరాల లోపు పిల్లలకు నులిపురుగులు తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని తినే ఆహారం పేగుల్లో చేరినప్పుడు రక్తంలోకి చేరాల్సిన పోషకాలను నులిపురుగులే పీల్చుకోవడంతో చిన్నారుల్లో ఎదుగుదల నిలిచిపోయి రోగాల భారినపడ తారన్నారు. ఆకలి మందగించి ఒక్కోసారి ప్రాణాలు కూడా కోల్పోయే ప్రమాదం కూడా ఉందన్నారు. నులిపురుగల నివారణకు ఆల్బెండజోల్ 400 మిల్లీగ్రాముల మాత్రలను 1-2 సంవత్సరాలలోపు వారికి అరమాత్ర, 2 నుండి 19 సంతవత్సరాలోపు పిల్లలు ఒక మాత్ర మింగించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ, నూర్జహాన్‌భేగం, ఆరోగ్య కార్యకర్తలు ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.